www.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

చిత్తూరు | తిరుపతి

శుక్రవారం | 23 ఆగస్టు 2024 | పేజీలు 9

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నివాసంలో పద్మవిభూషణ్ డాక్టర్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తన నివాసంకు విచ్చేసిన చిరంజీవి దంపతులకు ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికారు. స్వయంగా చిరంజీవి కేక్ కట్ చేసి తన సతీమణి సురేఖతో పాటు ఎమ్మెల్యేకి, ఆయన కుటుంబ సభ్యులకు తినిపించారు. తేనీరు సేవించాక చిరంజీవి హైదరాబాద్ బయలుదేరి వెళ్ళారు.

# జ్ఞానమ్మ కండ్రిగ చెరువు దర్జాగా కబ్జా



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం అపార మైన ఆర్థిక వనరులు కలిగిన నియోజకవర్గం. ఆదాయ వనరుల కు కొదవలేదు. గత ప్రభుత్వ హయాంలో విలువైన ప్రభుత్వ స్థలాలు, చెరువు, మేత పోరంబోకు స్థలాలు భారీ స్థాయిలో కబ్జా కు గురయ్యాయి. తొట్టంబేడు మండలం పెద్ద కన్నలిరెవెన్యూ పరిధి సర్వేనెంబర్ 210లో జ్ఞానంబ కండ్రిగ గ్రామానికి చెందిన చెరువు బసవయ్యపాలెం పంచాయితీ పరిధిలో ఉంది. చెరువు కట్టతోసహా కబ్జాకు గురైంది. శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలో చెరువు ఉండటంతో ఇక్కడ స్థలాలకు భారీ ఎత్తున డిమాండ్ ఉంది. చెరువు మధ్యలో ఆరు లైన్‌లతో జాతీయ రహదారి నిర్మించడంతో చెరువుపూర్తిగా కనుమరుగైపోయింది. సర్వీస్ రోడ్డు పక్కన సుమారు కోటి రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమి మిగిలి ఉంది. ఈ భూమిపై కొందరి నేతల కళ్ళు పడ్డా యి. గతంలో కొందరు వ్యక్తులు చెరువు పోరంబోకు స్థలాన్ని కబ్జా చేసుకునేవారు. అప్పట్లో తొట్టంబేడు తహసీల్దారుగా విధులునిర్వహించిన చంద్రమోహన్, అప్పటి డిటి, ప్రస్తుత తహసీల్దార్ మధుసూదన్‌రావు కూడా సందర్శించి ప్రభుత్వ స్థలమని నిర్ధారించారు. సాగు చేస్తున్న వారికి నోటీసులు ఇచ్చి ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. పాత సర్వీస్ రోడ్డు పక్కనే ఈ స్థలం ఉండటంతో ఈ భూమికి మంచి డిమాండ్ పెరిగింది. అప్పటి మంత్రి దివంగత నేత బొజ్జల గోపాల కృష్ణా రెడ్డి పట్టణానికి బైపాస్ రోడ్డు దగ్గరగా ఈ భూమి ఉండడంతో టూరిస్ట్ బస్టాండ్ ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని అప్పట్లో ప్రతిపాదనలు కూడా సిద్ధం చేశారు. కానీ కార్యరూపం దాల్చ లేదు. అప్పటి వైసీపీ నేతలు ఈ ప్రభుత్వ భూమిపై కన్నేసినప్పటికీ స్థానికుల నుంచి వ్యతిరేకత వస్తుందేమో అని గుట్టు చప్పుడు కాకుండా ఉండిపోయారు. అప్పటికే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా కాలువ పోరంబోకు సర్వేనెంబర్ 42లో ఆక్రమించేశారు. అంతే కాకుండా చిలకావారి కండ్రిగ రెవెన్యూ పరిధిలో

మిగతా 2లో

## నేడు గ్రామ సభలను పండుగ వాతావరణంలో నిర్వహించండి

**ఉపాధిహామీ పనులపై అవగాహనతోపాటు గృహ, గ్రామాల్లో కనీస సౌకర్యాలపై, రోడ్ కనెక్టివిటీ తదితర అంశాలపై చర్చించాలి**

**స్వర్ణ గ్రామంగా తయారవడానికి గ్రామ విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీలలో ఈనెల 23న ఒకే రోజు నిర్వహించే గ్రామసభలను విజయవతంగా నిర్వహించాలని, ప్రతి గ్రామ సభకు ఒక ప్రత్యేక అధికారిని నియమించామని, సదరు గ్రామసభలో స్వర్ణ గ్రామంగా తయారవడానికి గ్రామవిజన్ డాక్యుమెంట్ తయారు చేయాలని పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని మండలాల తహసీల్దార్లు ఎంపిడిఓలు మండల అధికారులు ఆర్డీఓలు, మునిసిపల్ కమిషనర్లు తదితరులతో సమీక్షిస్తూ కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధిహామీపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు గ్రామాల్లో విద్య, వైద్యం తాగు నీరు విద్యుత్ ఒక గ్రామం నుండి మరో గ్రామానికి గ్రామం నుండి మండలాన్ని కలిపే అనుసంధానం చేసే రహదార్లు నిర్మాణం వంటి మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఘణ, ద్రవ వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించి విజన్ డాక్యుమెంట్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. అందరు ప్రజా ప్రతినిధులు ఈగ్రామ సభల్లో పాల్గొనేలా చూడాలని అన్నారు. గ్రామ సభల నిర్వహణను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి దోహద పడే రీతిలో ఈగ్రామ సభలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. గ్రామసభల నిర్వహణకు సంబంధించి జారీ చేసిన మార్గదర్శకాలను తూచా తప్పక పాటించాలన్నారు.

ముఖ్యంగా ఉపాధిహామీ పథకం అమలుకు సంబంధించి మంజూరైన పనులు, కొత్త పనుల గుర్తింపు, సామాజిక తనిఖీపై గ్రామ సభల ద్వారా ప్రజల్లో పూర్తి అవగాహన కల్పిం చాలని చెప్పారు. అంతేగాక గ్రామాల్లో నూరు శాతం కనీస సేవలు కల్పించడం, ఫామ్ పాండ్ల నిర్మాణం, ఉద్యానవన, పట్టు పరిశ్రమలకు తోడ్పాటు అందించడం, పశుషెడ్ల నిర్మాణం వంటి వాటిపై కూడా

మిగతా 2లో

## రూ.50 లక్షల విలువ చేసే గంజాయి పట్టివేత

**చాకచక్యంగా పట్టుకున్న తిరుపతి రూరల్ సీఐ సాదిక్ ఆలీ**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ నాయుడుపేట చిత్తూరు బైపాస్ రోడ్డులో వెహికల్ చెకింగ్ చేస్తూ ఉండగా దాదాపు 50 లక్షల విలువగల గంజాయిని పట్టుకోవడం జరిగింది. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు వాహనాలను తనిఖీ చేస్తుండగా వేగనార్ ( కేఎల్ 71 డి3686) కేరళ రిజిస్ట్రేషన్ వాహనంలో సుమారు 50 లక్షలు విలువగల గంజాయి లిక్విడ్ రూపంలో ప్యాకింగ్ చేసిన గంజాయిని ఎంఆర్ పల్లి పోలీసులు చాకచక్యంగా పట్టుకోవడం జరిగింది, పోలీసులను గుర్తించిన ముగ్గురు వ్యక్తులు వాహనం వదిలి పారిపోయారు. వేగనార్ వెహికల్‌ను గంజాయిని స్వాధీనం కోసుకున్నారు. కొత్తగా బాధ్యతలు తీసుకున్న సీఐ సాధిక్ ఆలీ చాకచక్యంతో మొదటి కేసు నమోదు చేయడం జరిగింది. ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్సై నాగేంద్ర బాబు, షేక్ షావలి, ఏఎస్ఐ కానిస్టేబుల్ జోగారావు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.








## ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్ ధరించాలి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ద్విచక్ర వాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఎస్ఐ రాజ్ కుమార్ అన్నారు. కార్వేటినగరం మండల కేంద్రం విద్యుత్ శాఖ కార్యాలయంలో వాహనదాలతో సమావేశం నిర్వహించారు. ఏఎస్ఐ ముని కృష్ణ మాట్లాడుతూ వాహనాలపై ఎవరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ ధరించడం వాహనం నడపడం వల్ల క్షేమంగా ప్రయాణించవచ్చని అని తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు పండితుడు ఉర్దూ మీడియంలో సాంఘిక శాస్త్రం బోధించేనా?

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో ఉపాధ్యాయ సర్దుబాటులో తెలుగు పండితులు



ఉర్దూపాఠశాలలో ఉర్దూ మీడియంలో సాంఘిక శాస్త్రం భోధించేనా ? ఈ శాఖలో ఉపాధ్యాయులు అధనంగా ఉన్నప్పటికీ కొంతమంది ప్రయోజనాల కోసం అయిష్టత చూపుతూ రోస్టర్ పట్టికలో సదరు సాంఘక శాస్త్రం ఉపాధ్యాయుడు కానప్పటికీ ఆ స్థానంలో తెలుగు పండితుడు మార్కొండయ్య ను పని సర్థుబాటులో భాగంగా ఉర్దూపాఠశాలలో ఉర్దూమీడియం సాంఘిక శాస్త్రం భోధించమనడం ఎంతవరకు సమంజసం. ఈ విషయం తెలిసిన వెంటనే యస్టీయూ మండలాధ్యక్షులు లింగ మూర్తి వెంటనే మండల వనరుల కేంద్రానికి చేరుకుని, ఇతర ఉపాధ్యాయ సంఘాలను పిలిచి, ఉపాధ్యాయ పని సర్థుబాటులో గల మార్గదర్శకాలను వివరించడం జరిగింది. అనంతరం యస్టీయూ మండలాధ్యక్షులు లింగమూర్తి, యుటియఫ్ మండలాధ్యక్షులు బాబురమేష్ ఇరువురు కలసి వెంటనే మార్కొండయ్య పని సర్థుబాటును రద్దు చేసి ప్రభుత్వం ఇచ్చిన పనిసర్థుబాటు మార్గదర్శకాలలో ఉన్నవిధముగా చేయాలని మండల విద్యాశాఖ అధికారి కేశవరెడ్డి కి వినతిపత్రం సమర్పించారు.

## తిరుపతి మెట్లు దారిలో కొండపైకి నడుస్తూ కుప్పకూలిన భక్తుడు



**తిరుమల, మేజర్‌న్యూస్:** గుండెపోటుతో అక్కడకి అక్కడే మృతి. మృతుని వివరాలు తెలియాల్సి ఉంది.

## కలెక్టర్, ఎమ్మెల్సీలకు సిఐటియు ధన్యవాదాలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం అవినీతి సిడిపిఓపై రకరకాల పోరాటాలు ఫలితంగా కలెక్టర్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌లు స్పందించి చర్యలు తీసుకోవడాన్ని సిఐటియు ధన్యవాదాలు తెలియజేస్తున్నది. ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లలిత, సీనియర్ నాయకులు ప్రమీళలు మాట్లాడుతూ కుప్పం ప్రాజెక్టు సిడిపిఓ అరుణశ్రీ అంగన్వాడీలను రకరకాల కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడి ఇబ్బందులు గురి చేసిందని తెలిపారు. అకారణంగా ఇద్దరినీ టెర్మినేషన్ చేసిందని కోర్టుకెల్లి మళ్లీ విధుల్లోకి చేరిన పరిస్థితి ఉందన్నారు. అలాగే మొన్న జరిగిన అంగన్వాడి ఇంటర్వ్యూలలో అవకతవకలకు పాల్పడుతూ అర్హులైన ప్రమోషన్ మినీ వర్కర్‌కి ఇవ్వకుండా కొత్తవారికి ఇచ్చి అవినీతికి పాల్పడిందన్నారు.

జిల్లా అధికారులు కూడా లెక్కచేయకుండా వ్యవహరించిన సిడిపిఓపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు,రాష్ట్ర అధికారులకు సిఐటియు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడంతో స్పందించి కుప్పం నుంచి చిత్తూరు ఆఫీస్ కి సరెండర్ చేసుకున్నారు. ఈ ఘటనపై అధికారుల స్పందనకు సిఐటియు ధన్యవాదాలు తెలియజేసుకొన్నారు. అలాగే కింగ్ మేకర్ గా వ్యవహరిస్తున్న సీనియర్ అసిస్టెంట్ పై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులపై వ్యక్తిగతంగా మాకు ఎలాంటి ద్వేషం లేదని సమస్యలను పరిష్కారం చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తే ఇదే పద్ధతులో పోరాటం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు .కుప్పంలో ఎవరు వచ్చినా ప్రభుత్వ నిబంధనల ప్రకారం తమ విధులు నిర్వహించాలని అంగన్వాడీలను అకారణంగా ఇబ్బందులు పెట్టవద్దని హితవు పలికారు. అంగన్వాడీలు ఐక్యంగా పోరాటం చేసి సమస్యలు పరిష్కారం కోసం కలిసి రావాలని పిలుపునిచ్చారు.

## జ్ఞానమ్మ కండ్రిగ చెరువు దర్జాగా కబ్జా

(మొదటిపేజీ తరువాయి)



సర్వే నెంబర్ 78లో శివనాది పాలెం సర్వే నంబర్‌లో ఉన్న రాజీవ్ నగర్ లోని కొంత భాగం కబ్జాకు గురి అయింది. గత వైసిపి ప్రభుత్వానికి రెవెన్యూ అధికారులు చక్కగా లీగల్‌గా సలహాలిస్తూ సహకరించారని విమర్శలు ఉన్నాయి. భావితరాలకు ఉపయోగపడాల్సిన కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమి యదేచ్ఛగా కబ్జాదారులకు దోశ పెట్టారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో సుమారు 35 సంవత్సరాల పాటు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి కుటుంబం పరిపాల కొనసాగించినప్పటికీ ప్రభుత్వ ఆస్తులను కాపాడుకుంటూనే వచ్చారు. పాలకులు మారిన రెవెన్యూ అధికారులు తీరు మాత్రం మారడం లేదని విమర్శ లెక్కమవుతున్నాయి. మాజీ మంత్రి దివంగత నేత గోపాలకృష్ణారెడ్డి తనయుడు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రభుత్వ ఆస్తులపై దృష్టి సారించి భావితరాల అవసరాల కోసం కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి కబ్జాకు గురైన స్థలాన్ని స్వాధీనం చేసుకొని ఆక్రమణలకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఆక్రమణలపై తొట్టంబేడు తాసిల్దార్ మధుసూదన్ రావు ను వివరణ కోరగా తన దృష్టికి రాలేదని తగు చర్యలు తీసుకుంటానని, ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు రెవెన్యూ యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు.

## నేడు గ్రామ సభలను పండుగ వాతావరణంలో నిర్వహించండి

(మొదటిపేజీ తరువాయి)

చర్చించి వాటి కల్పనపై దృష్టి సారించాలని అన్నారు. ఇందులో ప్రతి గృహానికి కనీస అవసరాలు కొళాయి కనెక్షన్ గ్యాస్ మరుగుదొడ్లు, గ్రామ అవసరాలు, రోడ్ కనెక్టివిటీ విలేజ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నరేగా అంశాలపై చర్చించాలని దీని ద్వారా గ్రామ విజన్ డాక్యుమెంట్ తయారు అవుతుందని తెలిపారు. మొదటగా ప్రతి ఇంటికి కనీస వసతులైన రక్షిత మంచినీటి కొళాయి కనెక్షన్ ఎల్ పి జి గ్యాస్ కరెంట్ కనెక్షన్ మరుగుదొడ్లు ఉండేలా రెండవ అంశం గ్రామానికి సంబంధించి డ్రైనేజీ వీధి దీపాలు, సిమెంట్ రోడ్లు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఏర్పాటు ఉండేలా మూడవ అంశం ఇన్ఫ్రాస్ట్రక్చర్, అంతర్గత రోడ్లు, ఆసుపత్రి, పాఠశాల ఏర్పాటు ఫారం పాండ్లు పశువులకు షెడ్, పశు సంపద, ఉద్యాన వన పంటల సాగు, నాలుగవ అంశంగా సమీప గ్రామాలకు కనెక్టివిటీ, ఐదవ అంశంగా నరేగా కింద చేపట్టనున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు వంటి అంశాలు గ్రామ సభలో చర్చించాలి. ప్రతి గ్రామాన్ని స్వర్ణ గ్రామంగా మార్చేందుకు ప్రతిపాదనలు గ్రామ సభలో చర్చించి ప్రణాళికలు ఆమోదించాలనీ, తదనుగుణంగా సదరు ఫోటోలు, గ్రామ సభల రిజల్యూషన్లను సంబంధిత వెబ్సైట్ నందు అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయితీ అధికారిణి సుశీల దేవి, డిప్యూటీ సిఈఓ ఆది శేషా రెడ్డి, పీడి డ్వామా శ్రీనివాస ప్రసాద్, డిఎంహెచ్ఓ శ్రీహరి, ఆర్డీఓలు నిషాంత్ రెడ్డి, కిరణ్ కుమార్, రవి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ ప్రత్యేక దర్శనాలు రద్దు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి నవాహ్నిక బ్రహ్మోత్సవాల సందర్భంగా పలు శ్రీవారి ఆర్జిత సేవలు, బ్రేక్ దర్శనాలు, వివిధ ప్రత్యేక దర్శనాలను అక్టోబరు 3 నుండి 12వ తేదీ వరకు టిటిడి రద్దు చేసింది. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో స్వామివారి వాహనసేవలు వీక్షించేందుకు సామాన్య భక్తులు సాధారణం కంటే అధికంగా విచ్చేస్తారు. కావున వారికి సంతృప్తికరంగా దర్శనం కల్పించేందుకు బ్రహ్మోత్సవాలలో బ్రేక్ దర్శనాలు, వివిధ ప్రత్యేక దర్శనాలను టిటిడి రద్దు చేసింది. ఇందులో భాగంగా అక్టోబరు 3(అంకురార్పణం) నుండి 12వ తేదీ (చక్రస్నానం) వరకు ప్రతి రోజు వయో వృద్దులు, దివ్యాంగులు సంవత్సరం లోపు చిన్న పిల్లల తల్లిదండ్రులకు టిటిడి రద్దు చేసింది. విఐపి బ్రేక్ దర్శనాలను ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే టిటిడి పరిమితం చేసింది. భక్తులు ఈ విషయాన్ని గమనించి టిటిడికి సహకరించాలని కోరుతున్నది.

## విద్యార్థులు చంద్రబాబును ఆదర్శంగా తీసుకోవాలి

### గ్లోబల్ ఇలాంటి లీడర్ చంద్ర బాబును అందించిన ఘనత జిల్లాదే ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** నేటి తరం విద్యార్థులు ,యువత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆదర్శంగా తీసుకోవాలని మంచి విజన్ ఉన్న లీడర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక పి వి కేఎ న్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ జీవనజ్యోతి ఆధ్వర్యంలో ప్రముఖ ప్రైవేట్ కంపెనీలైన మ్యాట్, గోల్డ్ హ్యాండ్ నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి గురుజాల జగన్మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కళాశాలకు విచ్చేసిన శాసనసభ్యులకు కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సాధన సభ్యులు గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగానే కాకుండా ఇతర దేశాలలో కూడా విజన్ ఉన్న ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పేరు ప్రఖ్యాతులు సంపాదించారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్రంలో ఇతర దేశాల నుండి వచ్చే కంపెనీలను నెలకొల్పేందుకు ఆయన చేస్తున్న కృషి ఎనలేదని అన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఆయన చేస్తున్న ప్రయోగాత్మక ప్రణాళికలు విజయవంతమయ్యాయన్నారు. అలాగే చిత్తూరు నియోజకవర్గంలో క్యాంపస్ ఇంటర్వ్యూ ద్వారా ప్రముఖ ప్రైవేట్ కంపెనీలలో ఉన్నత ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు తాను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో నడుస్తూ కృషి చేస్తానని అన్నారు. రానున్న రోజుల్లో చిత్తూరు నియోజకవర్గ పరిధిలో ప్రముఖ కంపెనీలను ఏర్పాటు ఆహ్వానిస్తానని తద్వారా చిత్తూరు నియోజకవర్గ పరిధిలో యువతకు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కలిగే అవకాశం ఉంటుందన్నారు. గ్లోబల్ లాంటి విజన్ ఉన్న నాయకుడు చంద్ర బాబును అందించిన ఘనత మన చిత్తూరు జిల్లాకి దక్కుతుందన్నారు. అలాగే విద్యార్థులు సైతం ఆయనను ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లో ముందుకు రాణించాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి తన జీవితంలో ఓ ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలని ఆ లక్ష్యం టార్గెట్ గా ముందుకు సాగి 100% కృషి పట్టుదలతో సాధించాలని అన్నారు. తాను గూడ విద్యార్థి దశ నుండి లక్ష్యాన్ని ఉంచుకోవడం జరిగిందని ఆ లక్ష్యం మేరకు దేశ విదేశాల్లో తాను అనుకున్న ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. శాసనసభ్యునిగా చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధికి తన కృషి ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. చిత్తు నియోజకవర్గాన్ని హైటెక్ నియోజకవర్గంగా మార్చేందుకు అవసరమైన ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వ అండతో అధికారుల సహకారంతో ముందుకు సాగుతానని అన్నారు ఈ కార్యక్రమంలో ఆ కళాశాల బాటని ప్రొఫెసర్ మీరా సాహెబ్, జెకెసి కోఆర్డినేటర్ బాబు, మార్ట్ గోల్డ్‌హ్యాండ్ ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## "నేను మీకు తెలుసా" అవగాహన

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో నేను మీకు తెలుసా అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్లను సేవలను విద్యార్థినులకు తెలియజేయడానికి ఆర్పిఎఫ్ డిపార్ట్మెంట్ నుంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ సి.కే మధుసూదన్, ఫైర్ డిపార్ట్మెంట్ నుంచి ముని శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంట్లో గ్యాస్ వల్ల అగ్ని ప్రమాదం నీళ్లలో ప్రమాదం జరిగినప్పుడు మనల్ని మనం ఎలా కాపాడుకోవాలో లైవ్ డెమోతో తెలియజేశారు, రుయా హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మానస మాట్లాడుతూ విద్యార్థినులు డ్రగ్స్‌కు బానిసలు అయినందువలన ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు, మానస్ హాస్పిటల్ నుండి సైకిఆర్టిస్ట్ డాక్టర్ కిషోర్ కుమార్, సైబర్ క్రైమ్ నుండి సీనియర్ కానిస్టేబుల్ సీ.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీలలో సైబర్ నేరాలు మోసాల బారి నుండి ఎక్కడికి వెళ్ళకుండా ఒక్క ఫోన్ కాల్‌తో మనల్ని మనం ఎలా కాపాడుకోవాలో తెలియజేశారు. 100, 108, 104, 181, 112, 101, 1098, 139, 1930 ఈ టోల్ ఫ్రీ నెంబర్లకు సంబంధించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఎం.విద్యావతి, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ యువశ్రీ, డాక్టర్ మాధురి, డాక్టర్ సుజాత, వజిహ భాను, డాక్టర్ భార్గవి మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఐమాక్స్ లైట్లు పరిశీలించిన కమిషనరు, కౌన్సిలర్లు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపల్ పరిధిలో ముఖ్యమైన కూడలిల వద్ద ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఫ్లోర్ లీడర్ దాము, కౌన్సిలర్ జాకీర్‌లు గురువారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో రాత్రి సమయాలలో పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకే ఐమాక్స్ లైట్లుకు మరమ్మత్తులు చేయడం జరుగుతుందని తెలిపారు. అతి త్వరలో మున్సిపల్ పరిధిలో నలుమూలల ముఖ్యమైన కూడలిలో ఐమాక్స్ లైట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

## 25 నుంచి జీ తెలుగు సీరియల్స్

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించడంలో ముందుండే జీ తెలుగు మరో సరైజ్‌తో వస్తోంది. ప్రేక్షకుల ఆదరాభిమానాలతో విజయవంతంగా కొనసాగుతున్న సీరియల్స్‌ని ఇక నుంచి ఆదివారం కూడా సిద్ధమైంది. సోమవారం నుంచి శనివారం వరకు సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు ప్రసారమయ్యే సీరియల్స్ అన్నీ ఆగస్ట్ 25 నుంచి ఆదివారం కూడా ప్రసారం అవుతాయి. చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి, మా అన్నయ్య, నిండునూరెళ్ళ సావాసం, మేఘసందేశం, పడమటి సంధ్యా రాగం, త్రినయని సీరియల్స్ ఇకనుంచి ఆదివారం కూడా తమ అభిమానులను అలరిస్తాయి. చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సాయంత్రం 6 గంటలకు, మా అన్నయ్య 6:30 గంటలకు, నిండు నూరేళ్ళ సావాసం రాత్రి 7 గంటలకు, మేఘసందేశం 7:30 గంటలకు, పడమటి సంధ్యారాగం 8 గంటలకు, త్రినయని 8:30 గంటలకు ప్రసారం కానున్నాయి. ఈ నాన్ స్టాప్ సీరియల్ ఎంటర్టైన్మెంట్ ఈ వారం నుంచే ప్రారంభమవుతోంది. అశేష ప్రేక్షకాభిమానం పొందుతున్న ఈ ఆరు సీరియల్స్ ఇక నుంచి ప్రతిరోజూ ప్రేక్షకులను అలరించనున్నాయి. మధ్యాహ్నం సీరియల్స్ మాత్రం యథాతథంగా సోమవారం నుంచి శనివారం వరకు వాటి సమయాల్లో ప్రసారమై ప్రేక్షకులను అలరిస్తాయి.

## పాఠశాల అభివృద్ధికి సహకరించాలి

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పాఠశాల అభివృద్ధికి కొత్తగా ఎన్నికైన పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు సహకరించాలని ప్రధానోపాధ్యాయులు జ్ఞానప్రసాద్ కోరారు. గురువారం విజయపురం మండలం శ్రీహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొత్తగా ఎన్నికైన కమిటీ చైర్మన్ సురేష్, వైస్‌చైర్మన్ ఐలవతిలను ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు సత్కరించారు. దాత చెంచురాజు, ఉపాధ్యాయులు విజయచంద్రిక, సునీత, రాధాకుమారి, వెంకటేశు, గోపి, విజయకుమార్, విజయవర్మ, వెంకమరాజు పాల్గొన్నారు.




## చెత్త కుప్పల మధ్య ప్రాథమిక పాఠశాల

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులోని కొత్త హరిజనవాడ రోడ్డు పక్కన వున్న చెత్తకుప్పల మధ్య మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నడుస్తుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెత్త కుప్పల వద్ద చదువుకొంటూ ఆ పరిసర ప్రాంతాల్లోనే పిల్లలు ఆడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పాఠశాల ప్రాంగణంలోనే అంగన్వాడి కేంద్రం కూడా నడుస్తుంది. చిన్నారులు చదువుకునే చోట అపరి శుభ్రమైన వాతావరణం ఆ ప్రాంతంలో ఉండడంతో చిన్న పిల్లలకు సీజనల్ వ్యాధుల బారినపడే అవకాశం ఉందని తల్లి దండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాకాడు ప్రాథమిక పాఠశాలను పట్టించుకునే నాధులు కరువయ్యారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లి దండ్రులు, స్థానికులు కోరుతున్నారు.



## గ్రామ సభలకు ఎన్డీఏ శ్రేణులు హాజరు కావాలి

**అభివృద్ధి పనుల ఎంపికలో కీలకంగా వ్యవహరించండి**

**శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో శుక్రవారం జరిగే పంచాయితీలలో నిర్వహించు గ్రామ సభలకు అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు కూటమి పార్టీలకు చెందిన కేడర్ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు, కార్యకర్తలు తప్పక హాజరు కావాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆయా పంచాయితీ లలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో అభివృద్ధి పనులను ఎంపిక చేసి గ్రామ సభలో పంచాయితీ తీర్మానం చేయబడుతుందన్నారు. తమ గ్రామ అభివృద్ధికి అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులతో పాటు ఇతర మౌలిక వసతులు కల్పనకు అవసరమైన పనులను ఈ గ్రామ సభలో ప్రతిపాదించి తీర్మానం చేయవచ్చని తీర్మానం చేసిన పనుల జాబితాను జిల్లా కలెక్టర్‌కు పంపి పరిపాలన అనుమతి పొందిన అనంతరం కేటాయించిన నిధులతో పనులు ప్రారంభించి పూర్తి చేస్తారన్నారు. రాష్ట్రంలోని అన్నీ గ్రామ పంచాయితీలకు 23న ఒకేరోజు గ్రామసభలు నిర్వహించి పనులు ఎంపిక చేసి గ్రామాల్లో ఉవ్వెత్తున అభివృద్ధి పనులు చేపట్టాలన్నదే నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేపటి గ్రామ సభల్లో అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు పార్టీ శ్రేణులు విస్తృతంగా పాల్గొని కీలకంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** సినీ నటుడు కేంద్ర మాజీ సహాయ మంత్రి ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపకులు తెలుగు నేల పులకరించే గొప్ప నటుడు మెగాస్టార్ చిరంజీవి 69వ జన్మదిన వేడుకలను భీమగాని పల్లి సర్కిల్లో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఎదుట పీపుల్స్ రాయల్ ఫ్రంట్ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మాధవరెడ్డి జనసేన పార్టీ మండల అధ్యక్షులు విరుపాక్షి పట్టణ అధ్యక్షులు నరేష్ రాయల్ అర్బన్ సీఐ శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొని భారీ కేకును కట్ చేసి చిరంజీవి అభిమానులకు ఆర్పిఎఫ్ సభ్యులకు పంచిపెట్టడం జరిగింది. మాధవ రెడ్డి విరుపాక్షి మాట్లాడుతూ ప్రజా నాయకుడు అభిమాన నటుడు కోట్లాదిమంది అభిమానుల ఆరాధ్య దైవం తెలుగు నాట మహూటం లేని మహా మనిషి ఉమ్మడి రాష్ట్రంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసిన మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఆర్పిఎఫ్ టీం సభ్యులు జరపడం చాలా సంతోషకరమన్నారు ఆయన మరెన్నో సినిమాలో నటించి రాణించాలని రాజకీయంగా ఆర్థికంగా అత్యున్నత స్థానంలో ఉండాలని రాబోయే రోజుల్లో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ భగవంతున్ని మనసా వాచా కోరుకుంటున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో దేశాధి ప్రకాష్, చైతన్యరాయల్, హరి నాయక్, బాలాజీనాయక్, భాస్కర్ రాయల్, ఆటో నాయుడు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు టీడీపీ ఇన్‌చార్జ్ హాజరు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** నందమూరి తారక రామ బడుగు బలహీన వర్గాల సంఘ అధ్యక్షుడు సీనియర్ పాత్రికేయులు చిత్తూరు జిల్లా టిడిపి కల్చరల్ అకాడమీ ప్రధాన కార్యదర్శి అప్పి రెడ్డి యాదవ్ కుమారుడు సురేష్ యాదవ్ వివాహ వేడుక పట్టణంలోని ఆర్ఆర్ కళ్యాణ మండపంలో జరుగుతుండగా ఈ వివాహ మహోత్సవానికి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ నూతన దంపతులిద్దరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యలతో వందేళ్లు జీవితం గడపాలని మనసా వాచా కోరుకుంటూ ఆ దేవదేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి జనసేన మండల్ పార్టీ అధ్యక్షులు విరుపాక్షి పట్టణ పార్టీ అధ్యక్షులు నరేష్ రాయల్ రాష్ట్ర బీసీ కార్య నిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్ నాయకులు సివి రెడ్డి పోలీస్ గిరి లక్ష్మీపతి రాజు సమీపతి యాదవ్ వెంకట ముని యాదవ్ దేశాధి ప్రకాష్ పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పని దినాలను వంద రోజులకు పెంచండి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో అమలు అవుతున్న ఉపాధి హామీ పనులను వంద రోజులకు పనులు కల్పించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎం.రాజశేఖర్ అన్నారు. గురువారం పెనుమూరు మండలం నందు జరుగుతున్న ఉపాధి హామీ పనులను తనిఖీ నిర్వహించడం జరిగింది. మండలంలోని పులికల్లు గ్రామపంచాయతీలో జరుగుతున్నటువంటి కాలవ పూడిక తీత పని తనిఖీ చేసి అక్కడ ఉన్నటువంటి కూలీలతో చర్చించడం జరిగినది, అలాగే మదర్ ఫర్ ప్లాంట్ కార్యక్రమం భాగంగా గొడుగుమాను పల్లి, రామకృష్ణాపురం పంచాయతీ నందు అట్లవారివల్లిలో మొక్కలు నాటారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో ఉన్న ప్రతి గ్రామంలో కూడా కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని మండలంలో అమృత్ సరోవర్ మినీ అమృత్ సరోవర్ పనులు, రైతుల పొలాల్లో ఫారం పాండు, రోడ్డు ఇరువైపులా, ప్రభుత్వ ఆఫీసు ఆవరణంలో, పాఠశాలలో, కళాశాల ఆవరణంలో మొక్కలు నాటించాలని,చిన్న సన్నకారు రైతులకు పండ్ల తోటల పెంపకం, పూల సాగులో రోజా, మల్లెపూల సాగు పనులు గుర్తించి రైతులకు పనులు కల్పించాలని, మండలంలో పనులను వేగవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ పతక సంచాలకులు డాక్టర్ బండారు సుబ్రహ్మణ్యం, మండల అభివృద్ధి అధికారి నీలకంఠేశ్వర్ రెడ్డి,అదనపు ప్రోగ్రాం అధికారి గుణశేఖర్, ఈ సి, సతీష్ సాంకేతి సహాయకులు వినోద్, పరదేశి, స్థానిక క్షేత్ర సహాయకులు నరసింహులు, ప్రకాష్, తదితర ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే పేరుతో ఎవరైనా వసూళ్లకు పాల్పడితే సహించేది లేదు

**: ఎమ్మెల్యే భాను ప్రకాష్**

పుత్తూరు, మేజర్ న్యూస్: నగరి నియోజకవర్గంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఎమ్మెల్యే పేరుతో ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే సహించేది లేదని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ హెచ్చరించారు. గురువారం నియోజకవర్గంలోని పుత్తూరు, నగరి సబ్ రిజిస్టర్ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శక పాలనకు కృషి చేస్తానన్నారు. నగరి నియోజకవర్గంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శక పాలనకు అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా అక్రమ అవసలకు పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గ ప్రజలంతా ఈ విషయాన్ని గ్రహించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నవి ప్రజలకు సేవ చేయడం కోసమేనని... వారిని పదే పదే తిప్పించుకోవడం తగదని పేర్కొన్నారు. పుత్తూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రికార్డు రూమ్ పాడుబడటంతో కలెక్టర్ ద్వారా నూతన భవనాన్ని మంజూరు చేయిస్తానని.. అధికారులు ప్రతిపాదనలు పంపాలని అధికారులకు సూచించారు.అనంతరం అన్నా క్యాంటీన్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభీష్టద మృత్యుంజయ స్వామి హుండీ ఆదాయం లెక్కింపు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పట్టణంలో వెలసి ఉన్న అభీష్టద మృత్యుంజయ స్వామి వారి దేవస్థానం నందు ఐదు నెలలకు గాను గురువారం లెక్కించిన హుండీ ఆదాయం యాభై రెండువేలా తొమ్మిది వందలా నలభై తొమ్మిది రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి కమలాకర్ రావు తెల్పారు.ఈ హుండి లెక్కింపు కార్యక్రమం లో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు

**- జనసేన పార్టీ నేత అంజూరు చక్రధర్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** పద్మ విభూషణ్ మెగాస్టార్ కొణిదల చిరంజీవిని, తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి, అంజూరు చక్రధర్ మర్యాదపూర్వకంగా కలిసి జన్మ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసి, వారి కుటుంబ సభ్యులకు వీడ్కోలు పలకడం జరిగింది. మన మెగాస్టార్ చిరంజీవికి 69వ పుట్టినరోజు శుభాకాంక్షలు సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం ప్రసాద్ బుక్ షాప్ లో కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనంపాటి చలపతి, మళ్లీ. ప్రసాద్ రంగయ్య, వంశి పాల్గొన్నారు.

**చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేతలు కోలా ఆనంద్**



శ్రీకాళహస్తి ప్రసిద్ధిగాంచిన కళంకారీ పట్టువస్త్రాలు కప్పి, కొణిదల చిరంజీవికి ఘనంగా వీడ్కోలు పలికిన కోలా ఆనంద్. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో పద్మ విభూషణ్ మెగాస్టార్ కొణిదల చిరంజీవికి జన్మదిన సందర్భంగా విఐపి లాంచ్‌లో ఆయను కలిసి శ్రీకాళహస్తి దేవస్థాన శేవస్త్రం, తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు, కార్యకర్తలు ఎల్గొన్నారు.



**చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపన కోట వినుత**

జనసేన పార్టీ నేత కోట వినుత చంద్రబాబు పద్మ విభూషణ్ మెగాస్టార్ కొణిదల చిరంజీవి జన్మదిన సందర్భంగా తిరుమల గెస్ట్ హౌస్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో తిరుపతి విమానాశ్రయంలో చిరంజీవి కుటుంబ సభ్యులకు ఘనంగా వీడ్కోలు పలికారు.

## సమర్థవంతమైన పాలనకు నిలువుటద్దం / సీఎం చంద్రబాబు నాయుడు

**- విజన్ 2047 లక్ష్యంగా ముందుకు సాగుతున్న బాబు**
**- పెట్టుబడులను ఆకర్షించి, ఏపీ ప్రగతికి బాటలు వేస్తున్న కూటమి ప్రభుత్వం**
**- రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో చిత్తూరు పార్లమెంటు రూపు రేఖలు మారుస్తాం**



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** సమర్థవంతమైన పాలనకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడే నిలువుటద్దమన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ప్రజా సంక్షేమం రెండు కండ్లుగా భావించి పెట్టుబడులను ఆకర్షించడం ద్వారానే ఏపీ ప్రగతి సాధ్యమని సంకల్పించి, విజన్ -2047 ఏకైక ఎజెండాతో ముందుకు సాగుతున్న వైనం, బాబు చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌తో కలిసి ఏపీ పురోభివృద్ధి కోసం ముందుకు సాగుతున్న తాజా పరిణామాల పై ప్రసాద రావు గురువారం స్పందించారు. ప్రపంచాన్ని ఆకర్షించే విధంగా రాష్ట్ర రాజధాని అమరావతిని తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యంతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని చెప్పారు. అదే సమయంలో ప్రజా సంక్షేమానికి తొలి ప్రాధాన్యతనిస్తూ ముందు చూపుతో వ్యవహరిస్తున్నారని తెలియజేశారు. మొన్నటికి మొన్న ఏపీ సీఎం చంద్రబాబు,ఎట్టుబడులను తీసుకురావడంలో సఫలీకృతులయ్యారని ఆయన వివరించారు. చిత్తూరు పార్లమెంటు అభివృద్ధి విషయానికొస్తే.. ఎన్నికల సందర్భంగా తాను గుర్తించిన సమస్యల న్నింటిని ఇటు రాష్ట్ర ప్రభుత్వం, అటు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించామన్నారు. మరి ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, చిత్తూరు పార్ల మెంట్ అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీపడకుండా ముందుకెళ్లమని ఎప్పటికప్పుడు ఉత్సాహపరుస్తున్నట్లు తెలిపారు.యజేశారు. ఈ నేపథ్యంలోనే చిత్తూరు పార్లమెంటులో నెలకొన్న మామిడి రైతుల సమస్యలు, వాటి పరిష్కారానికి ముందడుగు వేయడంతో పాటు, రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, రైళ్ల రాకపోకలకు సంబంధించి.. ఆయా శాఖల కేంద్ర మంత్రులకు వినతి పత్రాలను సమర్పించినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలో నెలకొన్న నిరుద్యోగ సమస్యను రూపుమాపడం కోసం ఎం ఎస్ ఎం ఈ లను నెలకొల్పే దిశగా తాను ప్రయత్నాలు చేసినట్లు ప్రసాద రావు తెలిపారు. ఇవన్నీ కూడా ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తనకు అందించిన ప్రోత్సాహంతోనే సాధ్యమైయ్యాయన్నారు. బాబు అందిస్తున్న సహాయ సహకారాలతో చిత్తూరు పార్లమెంటు రూపురేఖలు మారుస్తానని ఎంపీ ధీమా వ్యక్తం చేశారు.

## ప్రజలకు నాణ్యమైన ఇందనం అందించడమే లక్ష్యం

**- జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు**

**చిత్తూరు క్రైమ్, మేజర్ న్యూస్:** ప్రజలకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందించాలానే ఉద్దేశంతో పోలీస్ వెల్ఫేర్ ఐఓసీఎల్ ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. చిత్తూరు పట్టణము లోని దర్గా సమీపంలో ఉన్నటువంటి ఏ.ఆర్. టాప్ లైన్ పోలీస్ క్వార్టర్స్ నందు ఐ ఓసిఎల్ వారి సహకారంతో నూతనంగా నిర్మించిన వరసిద్ధి వినాయక పోలీస్ వెల్ఫేర్ ఐఓసిఎల్ ఫిల్లింగ్ స్టేషన్ ను గురువారం జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భముగా ఎస్పీ మాట్లాడుతూ దాదాపు 8 నెలల సమయంలో దీనిని పూర్తి చేసామని పోలీసులతో పాటుగా చిత్తూరు పట్టణ ప్రజలందరికి అందుబాటులో ఉండి నాణ్యమైన పెట్రోల్ డీజిల్ అందించాలానే ఉద్దేశంతో పోలీస్ వెల్ఫేర్ ఐ ఓ సి ఎల్ ఫిల్లింగ్ స్టేషన్ సిద్ధం చేసామని తెలిపారు. ఫిల్లింగ్ స్టేషన్ ను నెలకొల్పడానికి సహాయ సహకారాలు అందించిన ఐఓసీఎల్ తిరుపతి డివిజన్ ఆఫీస్ జనరల్ మేనేజర్ రోహిత్ మోహన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం ఎస్పీ ఐఓసిఎల్ సిబ్బందిని ఈ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించడానికి ఎంతో కృషి చేసిన పోలీసు అధికారులను ఎస్పీ అభినందిస్తూ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్.ఆరిఫుల్లా, ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ జి.నాగేశ్వరరావు, ఏ.ఆర్. డి.ఎస్పీలు మహబూబ్ బాష, ఇలియాస్ బాష, ఎస్.బి. ఇన్‌స్పెక్టర్ మనోహర్, పట్టణ ఇన్‌స్పెక్టర్‌లు జయరామయ్య, నెట్టికంటయ్య, శ్రీనివాస రావు, నిత్యబాబు, ఆర్.ఐ.లు భాస్కర్, సుధాకర్, ఏ.ఓ. మోహన్ రావు, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉదయ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదాన్ని శవ రాజకీయం చేయడం

**- వైకాపా నాయకుల దిగజారుడుతనం**
**- టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురం మండలంలోని సెజ్ ఏసెన్సియా ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలడంతో సంభవించిన ప్రమాదాన్ని శవ రాజకీయం చేయడం వైకాపా నాయకుల దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. గురువారం స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాద ఘటన పై రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తక్షణమే స్పందించి యుద్ధ ప్రాతిపదికన అధికారులను, రెస్క్యూ సిబ్బందిని, సహాయక బృందాన్ని ప్రమాద స్థలాన్ని చేరుకుని క్షతగాత్రులను వెంటనే అక్కడి నుంచి ఆసుపత్రులకు తరలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని యుద్ధ ప్రాతిపదికన ఆదేశాలు జారీ చేసి, ప్రమాద ఘటనా స్థలాన్ని సందర్శించి ప్రమాద ఘటన కారణాలపై వెంటనే ఎంక్వయిరీ వేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించడం జరిగినది, హాస్పిటల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పి ప్రమాద ఘటనలో మరణించిన వారికి కోటి రూపాయలు, తీవ్ర గాయాల పాలైన వారికి 50 లక్షలు, పాక్షిక గాయాలైన వారికి 25 లక్షలు ప్రకటించి బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేయాలని దేశాలు జారీ చేసి ప్రమాద ఘటన బాధిత కుటుంబాలకు అండగా నిలవడం జరిగినదని, కానీ వైసిపి నాయకులు మాట్లాడుతూ కూటమి తెలుగుదేశం ప్రభుత్వం ఒత్తిడి వల్లే ఫార్మా కంపెనీలో మరమ్మతులు చేయలేదని, పర్యవేక్షణ కొరవడిందని చెప్పడం సిగ్గు మాలిన రాజకీయాలకు, శవ రాజకీయాలకు నిదర్శనం అన్నారు. సాక్షి ఛానల్లో గంటల తరబడి అంబులెన్సులోనే మరణించిన వారి సేవలోని ట్రోల్ చేయడం నీ జాతి నీచంగా ఉందన్నారు. గత వైసీపీ ఐదు సంవత్సరాల ప్రభుత్వ పరిపాలనలో ఒక్క విశాఖలోని 119 ప్రమాద ఘటనలలో జరిగి 120 మంది కార్మికులు మరణించడం జరిగినది గత ప్రభుత్వం కమిషన్ల కక్కుర్తికి దిగజారి పరిశ్రమల యాజమాన్యం పైన, పెట్టుబడుదారులు పైన తీవ్ర ఒత్తిడి చేసి అనేక ఇబ్బందులు పెట్టడం వలన కొత్త పరిశ్రమలు ఒక్కటి కూడా ఆంధ్ర రాష్ట్రానికి రాకపోవడానికి వైసిపి ప్రభుత్వ పరిపాలన కారణం అందుకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసమర్థత, దోపిడి పరిపాలన వలన ఆంధ్ర రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలకు ప్రోత్సాహాలు అందించక పోవడం వలన నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేకుండా ఆర్థికంగా 20 సంవత్సరాలు వెనుకబడడానికి వైసీపీ ప్రభుత్వమే కారణమన్న విషయాన్ని వైసిపి నాయకులు గ్రహించి బుద్ధి తెచ్చుకొని ఇప్పటికైనా ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నుంచి బయటపడడానికి టిడిపి కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను విమర్శించడం మానుకోవాలన్నారు. ఈ మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సి ఆర్ రాజన్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి కల్పన శిక్షణ

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండలంలో గంగాధర్ నెల్లు నియోజకవర్గంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఐటీ లో ప్రాంగణంలో డొమెస్టిక్ డేటా ఏంటి ఆపరేటర్ నిరుద్యోగులకు ఉచితంగా శిక్షణ ఉన్నట్లు తెలిపారు. విద్యారత పదో తరగతి ఇంటర్ మరియు డిగ్రీ విద్యార్థి కలిగి ఉండాలన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ అందించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు అబ్దుల్ 8142509017 సంప్రదించాలని చార్జ్ ఎంపీడీవో లక్ష్మీపతి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఘనంగా చిరంజీవి 70వ జన్మదిన వేడుకలను జనసేన పార్టీ నాయకులు శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ రహదారిపై బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పి జె సి బాబు, కిరణ్, అరుణ్ పూల చైతన్య మోహన్, కిషోర్, బి ఆర్ సి కుమార్, జన, సందీప్, సుదర్శన్ బాలాజీ, శివ, నాగరాజు, హరీష్, వెంకటరమణ, కోటి, సందీప్, సుబ్రహ్మణ్యం, చిరంజీవి అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు పంచాయతీల్లో గ్రామ సభలు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నేడు మండలంలో ఉన్న 24 పంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొత్త ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 24 పంచాయతీలలో ఉన్న సర్పంచుల అధ్యక్షతన గ్రామ సభ్యులను పంచాయితీ కార్యదర్శులు నిర్వహించాలని వారు తెలిపారు. ఈ గ్రామ సభలకు ముఖ్య అతిథులుగా మండలంలో ఉన్న అధికారులు పాల్గొనడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.ఈ గ్రామ సభలకు మండలంలో ఉన్న ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు, ఉపాధి హామీ కూలీలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామ సభలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## తహశీల్దార్‌ను సన్మానించిన ఎంపీపీ



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఇటీవల మండల తహసీల్దార్‌గా నూతనంగా పదవీ భాద్యతలు చేపట్టిన ద్వారకా నాద్ రెడ్డిని మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి అబినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు లింగం నాయుడు, వైస్సార్సీపీ మండల ఎస్.సి.సెల్ అధ్యక్షులు చుట్టు గురవయ్య, శ్రీపురం మునిరాజ గ్రామ రెవిన్యూ అధికారులు రమేష్, రవిచంద్ర పాల్గొన్నారు.

## జానపద కళాకారుడికి సన్మానం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా.. కళాకారుల తెలుగుదేశం పార్టీ సాంస్కృతి విభాగ అధికారి ప్రతినిధి నేత ఈశ్వర్ ఘనంగా సన్మాన కార్యక్రమంల నిర్వహించారు. కార్యక్రమంలో జానపద కళాకారులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలో తప్పిన ప్రమాదం



**తిరుపతి సిటి, మేజర్‌న్యూస్:** తిరుపతి బైరాగిపట్టెడిలోని ఓ ప్రైవేట్ స్కూల్లో గురువారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది..అయితే ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. బైరాగి పట్టడిలోని సోక్రటీస్ స్కూల్‌లోని స్టోర్ రూమ్‌లో గ్యాస్ సిలిండర్ లీకేజ్ కావడం వలన అగ్ని ప్రమాదం జరిగింది. సకాలంలో గుర్తించిన స్కూలు యాజమాన్యం విద్యార్థుల అందరినీ స్కూల్ భవనంలో నుంచి సురక్షితంగా తరలించారు. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది స్టోర్ రూమ్‌లో మంటలను అదుపు చేశారు. విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతిరోజూ నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించండి

### - కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి నగరం, మేజర్‌న్యూస్:** నగర ప్రజలకు తాగునీరు అందించే అన్ని ట్యాంకుల్లో నీటి సాంద్రత పరీక్షలు ప్రతిరోజు తప్పకుండా నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. గురువారం సాయంత్రం మంగళం వద్ద నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిల్టర్ హౌస్ ను ఇంజినీరింగ్ అధికారులతో. కలసి పరిశీలించారు. నీరు ఎలా ఫిల్టర్ చేస్తున్నారు? ఎన్ని రకాల పరీక్షలు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన నీరు అందించాలని అన్నారు. ఇందు కోసం అన్ని రకాల నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. అన్ని పరీక్షల రిపోర్టులు పక్కగా నమోదు చేయాలని, తనకు ప్రతిరోజు వ్యాట్సాప్ మెసేజ్ చేయాలని అన్నారు. నగర ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా, ఎక్కడ నీరు వృధా కాకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో ఎక్కడ కూడా వాటర్ పైపులు, మురుగునీటి పైప్ లైన్లు కలవకుండా నీటి కలుషితం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నీటి సరఫరా పైప్ లైన్ మరమ్మత్తులు వెంటనే సిబ్బంది అప్రమతమై పూర్తి చేయాలని అన్నారు. అలాగే నగరంలోని ప్రధాన కాలువల్లో జరుగుతున్న సిల్ట్ తొలగింపు పనులను ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ నెలాఖరులోపు సిల్ట్ తొలగింపు పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామి రెడ్డి, డి.ఈ.లు సంజయ్ కుమార్, మహేష్, తదితరులు ఉన్నారు.



బాధ్యతలు స్వీకరించిన శ్రీకాళహస్తి టూ టౌన్, శ్రీకాళహస్తి రూరల్, బుచ్చినాయుడు కండ్రిగ సీఐలు

## సిఐల బాధ్యతలు స్వీకరణ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం టూ టౌన్. శ్రీకాళహస్తి రూరల్. బుచ్చినాయుడు కండ్రిగ సర్కిల్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాళహస్తి రూరల్ సీఐగా తిరుపతి సిఐడి విభాగంలో పనిచేస్తున్న ఎం రవి నాయక్ బాధ్యతలు స్వీకరించారు. బుచ్చినాయుడు కండ్రిగ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా గతంలో శ్రీకాళహస్తి అర్బన్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పని చేసిన తిమ్మయ్య నేడు బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐగా తిరుపతి సిసిఎస్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సి వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పరిధిలో శాంతి భద్రతలు కాపాడి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటామని. రాజకీయాలకు అతీతంగా పనిచేస్తామని తెలిపారు.

## సీఐ సంగమేశ్వర రావుకు సన్మానం



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఇటీవల నూతనంగా నాయుడుపేట రూరల్ సిఐగా బాధ్యతలు చేపట్టిన సంగమేశ్వర రావును బుధవారం బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి బొల్లకాయల విజయభాస్కర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన రూరల్ సీఐ సంగమేశ్వర రావుకు శాలువా కప్పి, పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నాయుడుపేటలో శాంతిభద్రతల పరిరక్షణకు మరియు డ్రగ్స్ గంజాయి కట్టడికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## బాధ్యతలు స్వీకరించిన శ్రీసిటీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గంలో ని శ్రీసిటీ హైటెక్ పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్‌ప్పెక్టర్‌గా బి.వి శ్రీనివాసులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం కొలువు తీరిన తరువాత ప్రభుత్వ వివిధ శాఖల్లో అధికారుల బదిలీలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా పోలీస్ శాఖలోనూ బదిలీల ప్రక్రియ కొనసాగుతోంది.ఈ నేపథ్యంలో తిరుపతి పోలీసు కమాండ్ కంట్రోల్ విభాగంలో సీఐగా పనిచేస్తున్న బివి శ్రీనివాసులను శ్రీసిటీ సర్కిల్ ఇన్‌ప్పెక్టర్‌గా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు నియమించారు.ఈ క్రమంలో శ్రీసిటీ సీఐగా బివి శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టడం జరిగింది.అయితే గతంలో బివి శ్రీనివాసులు సత్యవేడు ఎస్ఐగా,సర్కిల్ ఇన్‌ప్పెక్టర్‌గా పనిచేశారు దీంతో ఆయనకు సర్కిల్ పరిధిలో ఉన్న పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు.

## నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### - చిత్తూరు క్రైమ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఉమా మహేశ్వరరావు



**చిత్తూరుక్రైమ్, మేజర్‌న్యూస్:** చిత్తూరు క్రైమ్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌గా ఉమా మహేశ్వరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన సాధారణ బదిలీలో భాగంగా అన్నమయ్య జిల్లా నందు ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ చిత్తూరు క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ పై రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నేరాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్టం దృష్టిలో అందరూ సమానులే అన్నారు.బాద్యతలు స్వీకరించిన తరువాత జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలును మర్యాదపుర్వకంగా కలవడం జరిగిందన్నారు.

## టీడీపీ కార్యాలయం ప్రారంభం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని కొలమాసనపల్లి పంచాయితీ కేంద్రంలో గురువారం తెలుగు దేశం పార్టీ కార్యాలయాన్ని టిడిపి నాయకులు ప్రారంభించారు. టిడిపి కార్యక్రమాలు సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు కొలమాసనపల్లి సీనియర్ టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ వెంకటరత్నం, మాజీ సర్పంచ్ సెల్వ రాజు, గణేష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యాలయ స్థాపన ముఖ్య ఉద్దేశం పంచాయితీలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం నియోజక వర్గంలో కొలమాసనపల్లి పంచాయితీకి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డప్ప, రామ్మూర్తి, సెల్వ, తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరు ఎస్సైగా స్వర్ణ తేజ



**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు అర్బన్ ఎస్సైగా స్వర్ణ తేజ గురువారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఈమె గతంలో చిత్తూరు డిసిఆర్బి నుండి బదిలీపై పలమనేరు ఎస్సైగా రావడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపంమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.

# లక్ష్యంతో ముందుకు పోతున్నా... సహకరించండి

### ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వాన్ని సహించను

### ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రం అన్ని రంగాల్లో ఏవిధంగా అయితే ముందుకు తీసుకెళ్తున్నారో అదే లక్ష్యంతో ఆయన అడుగుజాడల్లో చిత్తూరు నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్ళేందుకు తాను అనేక ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నానని తన లక్ష్యాన్ని కార్య రూపంలో చూపేందుకు అధికారులందరూ సహకరించాలని చిత్తూరు శాసనసభ్యుల గురజాల జగన్మోహన్ పేర్కొన్నారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన డయల్ యువర్ శాసనసభ్యుల కార్యక్రమంలో ఆయన చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని గుడిపాల, చిత్తూరు రూరల్ మండలం, చిత్తూరు అర్బన్ పరిధిలో ప్రజల నుండి పలు రకాల ఫిర్యాదులను ఫోను ద్వారా నేరుగా స్వీకరించారు. శాసనసభ్యులు గురుజాల జగన్మోహన్ దృష్టికి ప్రజలు తీసుకొస్తున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ అరుణతో పాటు ఇతర శాఖల సిబ్బందికి సూచించారు. తాను ఓ లక్ష్యంతో ముందుకు వెళుతున్నానని చిత్తూర్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు తాను చేస్తున్న పనులకు అధికారవర్గంతో పాటు ప్రజలు కూడా పూర్తిస్థాయి సహాయ సహకారాలను అందించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అడుగుజాడల్లో ఆయనను ఆదర్శంగా తీసుకొని చిత్తూరు నియోజకవర్గాన్ని హైటెక్ సిటీగా మార్చేందుకు ప్రజల ముందు తన ప్రణాళికను ఇప్పటికే తెలియజేశారని అన్నారు. చరిత్ర కలిగిన చిత్తూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు అనుకున్న స్థాయిలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని అన్నారు. పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన చిత్తూరు నియోజకవర్గం మాత్రం అభివృద్ధికి వెనుకబడి ఉండడంతో ఈ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని కనివిని ఎరుగని రీతిలో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారం తీసుకుంటానన్నారు. చిత్తూరు నియోజకవర్గ తమ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తమ ప్రభుత్వం అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో 50 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయిందని అన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన చిత్తూరు జిల్లాలో అన్ని నియోజకవర్గాల అభివృద్ధిపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి ఓ ప్రణాళికతో ముందు సాగుతున్నారని ఆ మేరకు ఆయన ఆధ్వర్యంలో చిత్తూరు నియోజకవర్గం తాను అనుకున్న విధంగా ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ప్రజల సహకారం ఉంటే ఏదైనా సాధించవచ్చునని ప్రజల సహకారం ఎల్లప్పుడూ తనకు అందించాలని కోరారు. ప్రజల సహకారమే కాకుండా ప్రభుత్వశాఖల అధికారులు కూడా అండగా ఉండాలని కోరారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు నిర్వహిస్తున్న డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమానికి మంచి స్పందన రావడం తనను చూసి ఇతర ఎమ్మెల్యేలు ఇదే కార్యక్ర మానికి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు.

# ప్రమాదాన్ని శవ రాజకీయం చేయడం వైకాపా నాయకుల దిగజారుడుతనానికి నిదర్శనం

### టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురం మండలంలోని సెజ్ ఏసెన్సియా ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలడంతో సంభవించిన ప్రమాదాన్ని శవ రాజకీయం చేయడం వైకాపా నాయకుల దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. గురువారం స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాద ఘటనపై రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తక్షణమే స్పందించి యుద్ధ ప్రాతిపదికన అధికారులను, రెస్క్యూ సిబ్బందిని, సహాయక బృందాన్ని ప్రమాద స్థలాన్ని చేరుకుని క్షతగాత్రులను వెంటనే అక్కడి నుంచి ఆసుపత్రులకు తరలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని యుద్ధ ప్రాతిపదికన ఆదేశాలు జారీ చేసి, ప్రమాద ఘటనా స్థలాన్ని సందర్శించి ప్రమాద ఘటన కారణాలపై వెంటనే ఎంక్వయిరీ వేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించడం జరిగినది, హాస్పిటల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పి ప్రమాద ఘటనలో మరణించిన వారికి కోటి రూపాయలు, తీవ్ర గాయాల పాలైన వారికి 50 లక్షలు, పాక్షిక గాయాలైన వారికి 25 లక్షలు ప్రకటించి బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేయాలని దేశాలు జారీ చేసి ప్రమాద ఘటన బాధిత కుటుంబాలకు అండగా నిలవడం జరిగినదని, కానీ వైసిపి నాయకులు మాట్లాడుతూ కూటమి తెలుగుదేశం ప్రభుత్వం ఒత్తిడి వల్లే ఫార్మా కంపెనీలో మరమ్మతులు చేయలేదని, పర్యవేక్షణ కొరవడిందని చెప్పడం సిగ్గు మాలిన రాజకీయాలకు, శవ రాజకీయాలకు నిదర్శనం అన్నారు. సాక్షి ఛానల్లో గంటల తరబడి అంబులెన్సులోనే మరణించిన వారి సేవలోని ట్రోల్ చేయడం నీ జాతి నీచంగా ఉందన్నారు.

గత వైసీపీ ఐదు సంవత్సరాల ప్రభుత్వ పరిపాలనలో ఒక్క విశాఖలోని 119 ప్రమాద ఘటనలలో జరిగి 120 మంది కార్మికులు మరణించడం జరిగినది గత ప్రభుత్వం కమిషన్ల కక్కుర్తికి దిగజారి పరిశ్రమల యాజమాన్యం పైన, పెట్టుబడుదారులు పైన తీవ్ర ఒత్తిడి చేసి అనేక ఇబ్బందులు పెట్టడం వలన కొత్త పరిశ్రమలు ఒక్కటి కూడా ఆంధ్ర రాష్ట్రానికి రాకపోవడానికి వైసిపి ప్రభుత్వ పరిపాలన కారణం అందుకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల్ను పెట్టడానికి ముందుకు వచ్చిన పరిశ్రమలను కూడా వైసీపీ నాయకుల కమిషన్ల కక్కుర్తికి ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోవడం నిజం కాదా ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసమర్థత, దోపిడి పరిపాలన వలన ఆంధ్ర రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలకు ప్రోత్సాహాలు అందించక పోవడం వలన నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేకుండా ఆర్థికంగా 20 సంవత్సరాలు వెనుకబడడానికి వైసీపీ ప్రభుత్వమే కారణమన్ను విషయాన్ని వైసిపి నాయకులు గ్రహించి బుద్ధి తెచ్చుకొని ఇప్పటికైనా ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నుంచి బయటపడడానికి టిడిపి కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను విమర్శించడం మానుకోవాలన్నారు. ఈ మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సి ఆర్ రాజన్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్‌లు పాల్గొన్నారు.

# లక్ష్మీకాంతంకు నేటి దినపత్రిక యాజమాన్యం నివాళులు

**చిత్తూరు, మేజర్‌న్యూస్:** నేటిదినపత్రిక సూర్య సీనియర్ పాత్రికేయులు కాణిపాకం గిరి సతీమణి సూర్యకాంతం అకాల మరణానికి చింతిస్తూ నేటి దినపత్రిక సూర్య మేనేజింగ్ డైరెక్టర్ నూకారపు సూర్యప్రకాష్ రావు, డైరెక్టర్ రామచంద్రరావు, నెట్వర్క్ ఇంచార్జ్ భాస్కర్, రాయలసీమ రీజనల్ ఇన్చార్జ్ లక్ష్మీనారాయణ, బ్రాంచ్ మేనేజర్ సురేష్, బ్యూరో లక్ష్మీపతిలు నివాళులర్పించి పాత్రికేయులు గిరికి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. పాత్రికేయుడు కాణిపాకం గిరి సతీమణి లక్ష్మీకాంతం అనారోగ్య కారణంగా తిరుపతి స్విమ్స్ నందు బుధవారం మృతి చెందడంతో ఆమె పార్థివదేహానికి గురువారం యాజమాన్యం ఆదేశాల మేరకు రాయలసీమ రీజినల్ ఇంచార్జ్ లక్ష్మీనారాయణ, బ్రాంచ్ మేనేజర్ సురేష్ నేతృత్వంలో చిత్తూరు జిల్లా బ్యూరో లక్ష్మీపతితో పాటు సూర్య కుటుంబ సభ్యులందరూ పాత్రికేయులు గిరి స్వస్థలమైన ఐరాల మండలం కుల్లంపల్లి గ్రామానికి చేరుకొని ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఆమె కుటుంబ సభ్యులకు యాజమాన్యం తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఇందులో సూర్య కుటుంబ సభ్యులు రఘునాథరెడ్డి, రామచంద్రాపురం మనోహర్, గుడిపాల శ్రీనివాసులు, పెనుమూరు ఖాజ, అజయ్ బాబు, బంగారుపాలెం నాగరాజులు ఉన్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న దేవాదాయ శాఖా మంత్రి, సినీ హీరో చిరంజీవి

### సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి వర్గాన్ని, ప్రజలను చల్లగా ఆశీర్వదించమని కోరుకున్నా... మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి



**తిరుమల, మేజర్‌న్యూస్:** ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి వర్గ సహచరులను రాష్ట్ర ప్రజలను చల్లగా ఆశీర్వదించి ఆయు ఆరోగ్య అష్టైశ్వర్యాలు ప్రసాదించి సుఖశాంతులతో వర్ధిల్లేలా ఆశీర్వదించమని కోరుకున్నానన్నారు. గురువారం ఉదయం ప్రాతఃకాల సమయంలో ప్రముఖ సినీహీరో చిరంజీవి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కుటుంబ సమేతంగా కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారిని దర్శించుకుని సేవించుకున్నారు. శ్రీవారిని దర్శించుకున్న వీరికి రంగనాయక మండపంలో ఆలయ మర్యాదలతో అర్చకులు ఆశీర్వచనం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీవారి దర్శనానంతరం ఆలయంవెలుపల మంత్రి మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రివర్గ సహచరులనురాష్ట్ర ప్రజలను చల్లగా ఆశీర్వదించి ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు ప్రసాదించి సుఖశాంతులతో వర్ధిల్లేలా ఆశీర్వదించమని కోరుకున్నానని రాష్ట్రం సుభిక్షంగా, సస్యశ్యామలంగా ఉండాలని కోరుకున్నానన్నారు. మంత్రి వెంట తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆనం కైవల్యారెడ్డి తదితరులు ఉన్నారు


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## నేడు కే. వడ్డేపల్లిలో గ్రామసభ

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు నేడు పాకాల మండలంలోని కే వడ్డేపల్లి పంచాయతీ పరిధిలో గ్రామసభ నిర్వహిస్తున్నట్లు సర్పంచి వరలక్ష్మి తెలియజేశారు. ఈ గ్రామ సభలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు, అలాగే అవగాహన, 24-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పనులు మంజూరు తదితర విషయాలపై గ్రామ సభలో చర్చించి అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరవుతారని, ఈ గ్రామ సభకు పంచాయతీ పరిధిలో ప్రజలందరూ రావాలని ఆమె కోరారు.

## పలమనేరు సిఐకు ఘన సన్మానం



**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు అర్బన్ సీఐగా నరసింహారాజు పదవి బాధ్యతలు స్వీకరించారు. పలమనేరు రూరల్ మండలంలోని జనసేన పార్టీ నాయకులు గురువారం సీఐ నరసింహారాజుకు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఎస్సై స్వర్ణ తేజను కలసి సన్మానించారు. వారు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు భువనేశ్వరి, మాధవ, పంచాయతీ నాయకులు ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డు కౌన్సిలర్ బి ఆర్ సి కుమార్ జన్మదిన వేడుకలు



**పలమనేరు, మేజర్ న్యూస్:** 15వ వార్డు కౌన్సిలర్ బి ఆర్ సి కుమార్ జన్మదిన వేడుకలను ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ లో పేద ప్రజల మధ్య తన జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి అంగరంగ వైభవంగా టిడిపి నాయకుల మధ్య జరుపుకున్నారు.అనంతరం అన్న కాంటీన్ వద్ద వచ్చిన ప్రజలకు అన్నదానం పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కుట్టి ,కిరణ్, నాగరాజు, గిరి, ఖాజా, వెంకటరమణ, సుదర్శన్ బాలాజీ, సురేష్, రెడ్డి, నదీమ్, రామ్మూర్తి, మురళీకృష్ణ, పర్వీన్, తదితరులు పాల్గొన్నారు

## ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలి



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా వినియోగించాలని పుంగనూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం భూపాల్ అన్నారు. గురువారం పట్టణంలో గల జూనియర్ కాళాశాలలో హెల్మెట్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోటార్ వాహనాల చట్టం విధి విధానాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. హెల్మెట్ ధరించకపోవడం వలన ప్రమాదాల బారిన పడి యువతీ, యువకులు మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్‌ను బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలని అందుకే హెల్మెట్‌ను ధరించి ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండి వాటిని పాటించాలన్నారు.ఈ మధ్య కాలంలో మన చౌడేపల్లి పట్టణంలో దాదాపు పది పదిహేను మంది యువకులు ప్రమాదాలలో మరణించిన సంగతి మనకందరికీ తెలిసినదేనని వారు తెలియజేశారు. పోలీసు శాఖ,కళాశాల సిబ్బందితో కలిసి అవగాహనా సదస్సు ను ఏర్పాటు చేశారు.

## పశు వైద్య విద్యార్థుల ఉపాధి సమస్య తీర్చాలని వినతి..

**తిరుపతిబ్యూరో మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా పశు వైద్య విద్యార్థులు మరియు పట్టభద్రులు ఎదుర్కొంటున్న స్టైఫండ్ మరియు ఉపాధి సమస్యను తీర్చాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు వినతి పత్రం ఇచ్చి మా సమస్యను తీర్చవలసిందిగా ఆంధ్రప్రదేశ్ పశు వైద్య విద్యార్థుల సంఘం తరపున.. తిరుపతి జనసేన పార్టీ ఇంచార్జ్ కిరణ్ రాయల్ కు గురువారం వినతి పత్రం సమర్పించారు. పశు వైద్య విద్యార్థులు ఎంబిబిఎస్ విద్యార్థులు ఐదున్నర సంవత్సరాలు చదివి తమ ప్రొఫెషనల్ డిగ్రీ ని పూర్తి చేస్తారు కానీ మా స్టైఫెండ్ కేవలం 7000 మాత్రమే ఉందని, ఎంబిబిఎస్ విద్యార్థులకు సమానంగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.. అలాగే గత పది ఏళ్లుగా ఖాళీగా ఉన్న 1800 వెటర్నరీ గ్రాడ్యుయేస్ను వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ గా రిక్రూట్ చేయాలని వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వెటర్నరీ స్టూడెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జూనపూడి ఎజ్రా, జనరల్ సెక్రెటరీ నస్సర్ ఖాన్, ట్రెజరర్ ఆకాష్, గుణ కౌశిక్, శివప్రసాద్, విష్ణు, అలీ, విద్యార్థులు పాల్గొన్నారు

## ముసలిపేడు ఎరుకుల కులస్తులు భూమలు కాపాడండి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం ముసిలిపెడు రెవెన్యూ సర్వే నంబర్ 398/1ఏ ,1బి 398/2ఏ ,2బి ,398/ లో 8 ఎకరాలు పొలం గత ముప్పై ఏళ్ళ నుండి యరుకుల కులస్తులు సాగు చేసుకుంటున్నారు. ఈ పొలాలు బ్యాంకులో రుణాలుకూడా తీసుకుని ఉన్నారు. ఎరుకుల కులస్తులు భూములను కొంతమంది అగ్ర కులస్తులు రాజకీయ పలుకుబడితో అప్పటి రెవెన్యూ అధికారులను భయపెట్టి, భయభ్రాంతులకు గురిచేసి రెవిన్యూ రికార్డులను తారుమారు చేయడం జరిగింది. ఈ భూములు వ్యవహారంపై ఆర్డిఓ సమగ్రమైన విచారణ జరిపి ఏరుకుల కులస్తులకు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో వారికి న్యాయం జరిగే వరకూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పేడు తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేపడతామని రెవెన్యూ అధికారులను హెచ్చరించారు.

## కళామతల్లి ముద్దుబిడ్డ మెగాస్టార్

**తిరుపతిబ్యూరో మేజర్‌న్యూస్:** చంద్రగిరిలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా బెల్లంకొండ రమేష్ రాయల్ రాజా రాయల్ తపసి మురళీ రెడ్డి పొర్లుదండాల ఈశ్వర్ మాట్లాడారు కొణిదెల శివశంకర వరప్రసాద్ అంతగా తెలియదేమో గాని మెగాస్టార్ చిరంజీవి అంటే తెలియని వారు ఉండరు. తన నటన, డాన్స్, ఫైట్స్ తో యావత్ సినీ ప్రపంచాన్ని శాసించాడు చిరు. 1974 ఆగస్టు 22న మొగల్తూరులో అంజనా దేవి, వెంకట్రావు దంపతులకు జన్మించాడు వరప్రసాద్. ఏ ముహూర్తాన నాడు వరప్రసాద్ అనే పేరు పెట్టారో కానీ నేడు కొన్ని కోట్ల మంది అభిమానుల హృదయాల్లో కళామతల్లి వరప్రసాదంగా చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.

**సేవా కార్యక్రమాలు:** సినిమాలోలతో పాటు సేవా కార్యక్రమాల్లోను మెగాస్టార్ ఎప్పుడూ ముందుంటారు. ఆపదలో ఉన్న వారిని



ఆదుకునేందుకు 1998లో అక్టోబరు 2న 'చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్' స్థాపించారు. 'చిరంజీవి బ్లడ్ బాంక్', 'చిరంజీవి ఐ బాంక్' వంటి సేవా సంస్థలు స్థాపించి ఎందరో జీవితాలలో వెలుగులు నింపి జై చిరంజీవిగా విరాజిల్లుతున్నారని కొనియాడారు. ఆయన మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రగిరి నియోజకవర్గ చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షులు రాజ రాయల్, బెల్లంకొండ రమేష్, చెరుకుల నీలాద్రి మునిరత్నం రాయల్, మురళీ రెడ్డి, గోపి రాయల్, నవీన్ కుమార్ రెడ్డి బుజ్జి, ఈశ్వర్ రాయల్, దండు లక్ష్మీ పతి ఫ్యాన్స్ పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధికి ఉచిత టీకాలు

**గూడూరు రూరల్, మేజర్ న్యూస్ :** పశువులకు వ్యాపించే గాలికుంటు వ్యాధులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని గూడూరు పశు సంవర్థక శాఖ సహయ సంచాలకులు డాక్టర్ సురేష్ పాడి రైతులకు సూచించారు. మంగళవారం నుండి సెప్టెంబర్ 18 తేదీ వరకు



జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద పశువులలో కలిగే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా గూడూరు పట్టణంలోని 1, 2 వార్డు లలో, అలాగే మండల పరిధిలోని కొండాగుంట, చెన్నూరు, తిప్ప వరంపాడు గ్రామాలలోని 298 పశువులకు టీకాలు వేశారు. ఈ సంద ర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి సోకిన పశు వులకు తీవ్రమైన జ్వరం, నీరసం, కొద్దిపాటి ఎండకు కూడా రొప్పడం తదితర లక్షణాలు ఉంటాయన్నారు. ఈ వ్యాధి వలన పశువుల పాల ఉత్పత్తి తగ్గిపోవడంతో పాటు పని సామర్థం తగ్గి క్షీణించిపోతుందని తెలిపారు. ఇటువంటి సమయంలో దూడ పాలు తాగితే మృతి చెందే ప్రమాదం కూడా ఉందన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని రైతులు నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా పై లక్షణాలు ఉన్న పశువులకు టీకాలు వేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాకాడులో శ్రీ అంకమ్మ గ్రామ దేవత గుడి నిర్మాణానికి భూమి పూజ

**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడు గ్రామంలోఎన్నో ఏళ్లుగా శివాలయం వద్ద ముదిరాజ్ కుటుంబాల వారు వేప చెట్టుకు ఎన్నో ఏళ్లుగా గుడి నిర్మాణానికి నోచుకోకపోవడంతో ఆ కుటుంబాల్లో తీరని కోరిక మిగిలిపోయింది. స్థానిక టిడిపి నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి చొరవతో గురువారం గుడి నిర్మాణానికి ముదిరాశి కుటుంబాల వారు భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెదేపా నాయకులు సన్నారెడ్డి విజయ్ శేఖర్ రెడ్డి, నెల్లూరు సుధాకర్ రెడ్డి. ముదిరాజ్ కుటుంబాలు కార్యం, వెలుగు, చిట్టేటి, అన్నమేటి, గడి, పుట్టమనేని కుటుంబాలు కలసి ఈ గుడి నిర్మాణానికి జరిగిన భూమి పూజలో పాల్గొన్నారు. అనంతరం ముదిరాశి కుటుంబాల వారందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములైనారు.



## ఫల సరుకులు, కూరగాయలు పంపిణీ

**వాకాడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డి పాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడు తున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనుకబడిన ఆరు కుటుంబాలకు 20వేల రూపాయల విలువచేసే ఫలసరుకులు,కూరగాయలు,రొక్కం నెల్లూరు జిల్లా శ్రీ వైఖానస సంఘం సభ్యులు కందుకూరు శేషాచార్యులు, వాకాటి కళ్యాణకృష్ణ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ దాతల సహాయ సహకారాలతో శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ అనేక ధార్మిక సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తున్నదని ఈ సందర్భంగా దాతలకు, సంస్థ ప్రతినిధులకు వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఆర్థికంగా వెనుకబడిన వారికి తమ చేతుల మీదుగా సహాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు మాట్లాడుతూ నాయుడు వెంకటరమణారెడ్డి, సరోజనమ్మల స్మృత్యర్థం వారి కుటుంబ సభ్యులు రామిరెడ్డి



వెంకటరామిరెడ్డి,హైవావతమ్మ దంపతుల దాతృత్వంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. దాతలు సహకరిస్తే మునుముందు మరిన్ని కార్యక్రమాలు చేయడానికి తమ సంస్థ ప్రతినిధులు సిద్దంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో అరసి నరేష్ శర్మ, పవన్ కుమార్ శర్మ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యంపై కేసు నమోదు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని పుల్లూరు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అక్రమంగా మద్యం తరలిస్తుండగా అక్రమ మద్యం పై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై కే శ్రీకాంత్ తెలిపారు.ఎస్సై వివరాలు మేరకు మండలంలోని పుల్లూరు గ్రామానికి చెందిన



మొరం దుర్గారావు,మించాల ప్రసాద్ కలవకూరు పుల్లూరు మధ్యలో 21 మద్యం బాటిల్లు ఇందులో భాగంగా 8 రాయల్ స్టాగ్ ఫుల్లులు,3 కింగ్ ఫిషర్ బీర్లు, 10 కింగ్స్ వెల్ కోటర్ బాటిల్లు అక్రమంగా తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. ఎస్సై కె.శ్రీకాంత్ మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వారు తెలిపారు.